ABINAND GRAND
HOTELS & RESORTS
Plot No.11, Shiva Ganga Colony,
Opp. Big Bazaar, L.B. Nagar,
Hyderabad - 500 068.
Ph:040-24039994, 24039995, 24039996
www.abinandgrand.com

నేటి కేసరి
NETI KESARI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
Click Here
E- Paper
మంగళవారం 24 - 06 - 2025 హైదరాబాద్ సంపుటి: 16 సంచిక: 145 పేజీలు : 12 వెల : 2/-

# రైతు నేస్తం.. మరో సభకు సిద్ధమైన కాంగ్రెస్ సర్కార్..





**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

కాంగ్రెస్ సర్కార్ మరో సభకు సిద్ధమైంది. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు అందించిన రైతు భరోసాపై.. ప్రభుత్వ విజయాన్ని ప్రజల మధ్య పంచుకునేందుకు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో "రైతు భరోసా విజయోత్సవ సభ" నిర్వహించనున్నట్టు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు పాల్గొననున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి రైతుభరోసా లబ్ధిదారులు హాజరుకాబోతున్నారు. రైతుల ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు, వారి సంతోషాన్ని పంచుకునేందుకు ఈ సభను "రైతు నేస్తం వేదిక"గా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. రైతుల సాగు కార్యకలాపాలకు తొలకరిలో ముందుగానే భరోసా ఇచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల మేర నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇది రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. మరోవైపు, గతంలో కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్ల రుణమాఫీ చేసి అండగా నిలిచారన్నారు. అదే దారిలో ప్రస్తుతం తెలంగాణలో 25 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ వర్తించిందని మంత్రి తెలిపారు. సభ సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూసేందుకు విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సంబంధిత శాఖల అధికారులతో కలిసి స్పష్టమైన సూచనలు చేసినట్టు మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

## బీబీనగర్ మెట్రో మార్గానికి మోక్షమెన్నడో?



**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

ఉప్పల్, ఓఆర్ఆర్, ఘట్కేసర్ మీదుగా బీబీనగర్ వరకు మెట్రో మార్గానికి మోక్షం కలగడం లేదు. ఫేజ్–3 కింద మెట్రో కారిడార్‌ను విస్తరించేందుకు గత ప్రభుత్వం ప్రతిపాదించి ఆమోదించిన బీబీనగర్–ఉప్పల్ మెట్రో కారిడార్‌లో పురోగతి కనిపించడం లేదు. రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌ను ఊపిరాడకుం డా చేస్తున్న ట్రాఫిక్ సమస్యల నుంచి ఉపశమనం కల్పించేందుకు గతప్రభుత్వం ఔటర్‌చుట్టూ మెట్రో రైలు సేవలను

2లో

## గాంధీ భవన్ ముందు.. యాదవుల నిరసన




**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు నిరసన ప్రదర్శనకు దిగారు. తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తమ గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు. మొత్తం 30 గొర్రెలు, ఐదు మేకలతో యాదవ సామాజిక వర్గానికి చెందిన కొందరు గాంధీభవన్‌కు చేరుకున్నారు. తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి కావాలని, గొర్రెలకు, మేకలకు వైద్య, బీమా సౌకర్యాలు కల్పించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొదటి సారి కేబినెట్‌లో గొల్ల, కురుమలకు అవకాశం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లోనూ అవకాశం దక్కలేదన్నారు. గాంధీభవన్‌లో నిరసన నేపథ్యంలో గొల్ల, కురుమల సామాజికవర్గ నేతలతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చర్చలు జరిపారు. వారి వినతి పత్రం స్వీకరించి వారి గోడును విన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరితో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని పీసీసీ చీఫ్ హామీ ఇచ్చారు.

## అన్ని పథకాలు బంద్



**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం)పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'ఆత్మశుద్ధిలేని యాచార మదియేల.. భాండశుద్ధి లేని పాకమేల..' అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని అన్నారు. సన్నాలకు బోనస్ బంద్..ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్.. గ్యాస్ బండకు రాయితీ బంద్.. రాజీవ్ యువ వికాసం అమలు

2లో

## రప్పా రప్పా జైలులో వేయాలి




**నిజామాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నేతలను రప్పా రప్పా జైలులో వేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఓటమి తప్పదన్నారు. ఆ ఎన్నికల్లో హరీష్ రావు తప్ప ఎవరూ విజయం సాధించరని ఎంపీ ధర్మపురి అరవింద్ జోస్యం చెప్పారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం బెదిరించి.. సాయంత్రం మిలాఖత్ అయితే.. కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవంటూ మండిపడ్డారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభ మైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయను న్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచిన సిట్



**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) దూకుడు పెంచింది. అందులోభాగంగా సోమవారం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్( ఎస్ఐబీ) రివ్యూ కమిటీ ప్యానల్‌ను తప్పుదోవ పట్టించిందని తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి వాంగ్మూలం ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కోసం ఎస్ఐబీ పంపిన నెంబర్లపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు మాజీ సీఎస్ ఈ సందర్భంగా వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు స్టేట్‌మెంట్‌ను సైతం సిట్ అధికారులు రికార్డు

2లో

నేటికేసరి

మంగళవారం 24 జూన్ 2025

# గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత -డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు -ముఖ్యంగా యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**సిద్దిపేట నేటి కేసరి 23**

యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్,సిటిజన్ స్కూల్ విద్యార్థిని విద్యార్థుల తో నర్సాపూర్ ఎక్స్ రోడ్ నుండి వేములవాడ కమాన్ వరకు ర్యాలీ నిర్వహించి వేములవాడ కమాన్ వద్ద మానవహారం చేసి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగేఅనర్థాల గురించి అవగాహన కల్పించారు.టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు.గంజాయి వంటి మత్తుపదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు.గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్, స్కూల్ ఉపాధ్యాయులు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## సిద్దిపేట టాస్క్ ఫోర్స్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జి. శ్రీధర్

**సిద్దిపేట నేటి కేసరి 23**



సిద్దిపేట టాస్క్ ఫోర్స్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జి. శ్రీధర్, సోమ వారం రోజు మర్యాద పూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్. ని కలసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా అభినందించి గంజాయి ఇతర మత్తు పదార్థాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచి ంచారు.ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచు కోవాలని సూచించారు.పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి టాస్క్ ఫోర్స్ కీలకంగా పాత్ర పోషించాలని సూచించారు.

## నేటి నుండి మూడు రోజులు మిషన్ భగీరథ నీరు నిలిపివేత

**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**

జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గంలో నేటి నుండి మూడు రోజులపాటు మిషన్ భగీరథ నీరు నిలిపివేయడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక ఇంజనీర్ మిషన్ భగీరథ గ్రేడ్ డివిజన్ జి శేఖర్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ పైపులైను మరమ్మతులు 145 ఎం ఎల్ డి డబ్బా సబ్ స్టేషన్ లోమరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. నేటి నుండి మూడు రోజులు మధ్యాహ్నం ఒకటి గంటల నుండి 25-06-2025 తేదీలలో, కోరుట్ల, జగిత్యాల ధర్మపురి నియోజకవర్గం (వెల్గటూర్, ధర్మారం, ఎండపల్లి మండలాలు మినహాయించి) పరిధిలోని వున్న గ్రామాలకు మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ నీరు ఇవ్వలేము అన్నారు, మీ గ్రామంలో మున్సిపాలిటిలో వున్న బోరు లేదా బావి నీరు ఉపయోగించుకోనుటకు తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోగలరని దీనికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జగిత్యాల ప్రజలకు నిరంతరం అండగా ఉంటా

# స్థానిక సంస్థల ఎన్నికల్లో నాకు మద్దతుగా ఉండండి

**- జగిత్యాల శాసనసభ్యులు**

**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**

జగిత్యాల ప్రజలకు నిరంతరం అండగా ఉంటాను స్థానిక సంస్థ ఎన్నికల్లో నాకు మద్దతుగా ఉండాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు. సోమవారం రోజున జగిత్యాల పట్టణ,అర్బన్ మండలానికి చెందిన 126 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 45 లక్షల 27 వేలు,98 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 98 లక్షల 11వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహకారం తో జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. పట్టణంలో నాణ్యతతో అభివృద్ధి పనులు చేస్తున్నాం అని సూచించారు.లే అవుట్ ప్రకారం ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు.చెరువు బాగుంటే మనం బాగుంటాం..చెరువులు కలుషితం కాకుండా చూడాలి కోరారు.జగిత్యాల పట్టణ మోతే చెరువు అభివృద్ధికి 3 కోట్ల 50, కండ్ల పల్లి చెరువు కు 3 కోట్ల పైగా నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.జగిత్యాల తిప్పన్న పెట్ కు 10 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు అయ్యాయి అని అన్నారు.శంకులపల్లి ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 15 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ 2 కోట్ల 70 లక్షలు మంజూరు అయ్యాయి.ఆయా వార్డులలో నీటి కొరత తీరనుందన్నారు.18 వేల ఇండ్ల ఉచిత కరెంట్ ఇస్తున్నాం తెలిపారు సన్న బియ్యం తో ఆహార భద్రత కలిగిందన్నారు.రాష్ట్రంలో ఎక్కడాలేని విదంగా 4520 ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో చేపట్టడం జరిగిందని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేస్తాం భరోసా ఇచ్చారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు.డబల్ బెడ్ రూం ఇండ్ల కోసంమౌలిక సదుపాయాలు కల్పన చేపడతాం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,అడువల లక్ష్మణ్,ఎమ్మార్వో రామ్మోహన్,బాలే శంకర్,ములసపు మహేష్, గోడిసెల గంగాధర్,రాజేశ్వర్ రెడ్డి,దుమాల రాజ్ కుమార్,జంబర్తి





శంకర్,శ్రీరామ్ భిక్షపతి,ఫిరోజ్,ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ లు,సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం

**- పాల్గొన్న జగిత్యాల అదనపు కలెక్టర్**





**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**

జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం రోజున ఉదయం 6 నుండి 9 గంటల సమయంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవంను 2కె రన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు విద్యార్థిని విద్యార్థులు (బాక్సింగ్ ట్రైనింగ్), వాకార్స అసోసియేషన్స, వివిధ రకాల క్రీడాకారులు/అభిమానులు, వ్యాయమ ఉపాధ్యాయులు, జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా ఒలంపిక్ కన్వీనర్, పోలీసు శాఖ వారు పాల్గొన్నారని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. కోరుకంటే రవి కుమార్ తెలిపారు.

# బీబీనగర్ మెట్రో మార్గానికి మోక్షమెన్నడో?

**మొదటిపేజి తరువాయి**

విస్తరించాలని సంకల్పించింది. హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగురోడ్డుకు అనుసంధానం చేస్తూ మెట్రో రైలు సేవలు అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళిక కు రూపకల్పన చేసింది. ఫేజ్-3 కింద రూ.60వేల కోట్ల తో 278 కిలోమీటర్ల మేర మెట్రో రైలు మార్గాన్ని ప్రతిపాదించింది. ఈ మేరకు తొలుత రూ.39,190కోట్లతో 142 కిలోమీటర్ల మేర ఎనిమిది కొత్త మెట్రో మార్గాలు నిర్మించేందుకు 2023 జూలై 31న గత ప్రభుత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నాలుగేళ్లలో పనులు పూర్తి చేస్తామని నాడు ప్రకటించింది. ఈ ఎనిమిది కొత్త మెట్రో మార్గాల్లో ఉప్పల్, ఓఆర్ఆర్, ఘట్కేసర్, బీబీనగర్ మెట్రో కారిడార్ మార్గం ఉంది. దీంతో ప్రజలకు మెరుగైన, వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని ఈ ప్రాంత ప్రజలు భావించారు.

రెండేళ్లయినా..ఉప్పల్-బీబీనగర్ మెట్రో కారిడార్‌ను గత ప్రభుత్వం ఆమోదించి రెండేళ్లు కావొస్తోంది. ప్రభుత్వం మారి ఏడా ది దాటగా, గత ప్రభుత్వం రూపొందించి ఆమోదించిన ఫేజ్-3 మెట్రో కారిడార్ విస్తరణపై కదలిక లేదు. ఈ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టి కొత్త ప్రతిపాదనలను రూపొందించి ముందుకు వెళ్తోంది. దాంట్లో బీబీనగర్, ఉప్పల్ మెట్రో కారిడార్ ప్రతిపాదన లేకపోవడంతో ఈ ప్రాజెక్టు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో ఉప్పల్-బీబీనగర్ మెట్రో మార్గం మరుగున పడినట్లేనా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.సన్నగిల్లుతున్న ఆశలు.. ఉప్పల్-బీబీనగర్ మెట్రో కారిడారిపై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇది పూర్తయి అందుబాటులోకి వస్తే వేగవంతమైన, సులభతరమైన ప్రయాణ సదుపాయం చేరువవుతుంది. హైదరాబాద్‌లోని ఏ ప్రాంతానికైనా 20 నుంచి 30నిమిషాల్లో చేరుకునే వెసులుబాటు కలుగుతుంది. బీబీనగర్‌లో ఇప్పటికే విశాలమైన రోడ్డు, రైల్వే మార్గాలు అందుబాటులో ఉండగా దీనికి తోడుగా మెట్రో రైలు చేరువైతే ఈ ప్రాంతం వాణిజ్య, వ్యాపార, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. అంతేగాక పలు రంగాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉప్పల్-బీబీనగర్ మెట్రో కారిడార్ ప్రాధాన్యాన్ని గుర్తించి ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంతోపాటు పనులు ప్రారంభించాలని స్థానికులతోపాటు జిల్లా వాసులు కోరుతున్నారు.

ఉప్పల్-బీబీనగర్ మెట్రో మార్గం చేపట్టాలి : పిట్టల అశోక్, బీబీనగర్... గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన ఉప్పల్, ఓఆర్ఆర్, ఘట్కేసర్, బీబీనగర్ మెట్రో కారిడార్‌ను చేపట్టాలి. అందుకు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలి. మెట్రో రైలు మార్గం నిర్మించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. బీబీనగర్ వరకు మెట్రో సేవలు అందుబాటులోకి వస్తే జిల్లా ప్రజలకు ఎన్నో విధాలుగా ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచిన సిట్

**మొదటిపేజి తరువాయి**

చేశారు. మావోయిస్టు సానుభూతిపరులు ఉగ్రవాద సంబంధిత సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నారని ఎస్ఐబీ నుంచి రివ్యూ కమిటీకి లేఖ ఇచ్చినట్లు గుర్తించారు.మరోవైపు ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ నేతల వాంగ్మూలాలను సిట్ అధికారులు నమోదు చేస్తున్నారు. ఆ క్రమంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఇక సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి బరిలో దిగిన సమయంలో.. ఆయనతోపాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్లు సైతం ట్యాప్ అయినట్లు సిట్ దర్యాప్తులో గుర్తించారు.

# బీఆర్ఎస్ పథకాలు బంద్

**మొదటిపేజి తరువాయి**

కాకముందే బంద్.. బీఆర్ఎస్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ మొత్తానికే ప్రభుత్వం బంద్ చేసిందని హరీష్ రావు ఆరోపించారు.అన్ని పథకాలు బంద్ అయ్యాయి.. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్ అయ్యాయని, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవని.. ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. పాలన అంటే ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు తీర్చుకోవడం కాదని.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో ఊదరగొట్టారని.. గొర్రెల పంపిణీ దేవుడెరుగు, కట్టిన డిడి పైసలు కూడా వాపస్ ఇవ్వలేని దుస్థితి నెలకుందని తీవ్రస్థాయిలో విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు విని విని విసిగి పోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్‌కు గొర్రెలు తోలుకొని వచ్చి.. నిరసన తెలియచేసారని అన్నారు. మోసాన్ని గుర్తించి, అన్ని వర్గాల ప్రజలు ఏకమై గాంధీ భవన్‌కు పోటెత్తకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. చెప్పిన గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకుంటే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని హరీష్ రావు అన్నారు.పంచాయతీ నిధులు విడుదల చేయాలి.. కాగా మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్కకు ఆదివారం హరీశ్‌రావు లేఖ రాశారు. చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఆ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు



**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**


జగిత్యాల జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో 13 లక్షల నిధులతో డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్ ,అడువల లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ కోరే గంగమళ్ళు,డి ఈ నాగేశ్వర్,పుల్ల మల్లయ్య,పుల్ల మహేష్,నర్సయ్య, బింగి రాజశేఖర్,గట్టు రాజు, ఏవో శ్రీనివాస్,మున్సిపల్ అధికారులు,పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు ,మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు. అనంతరంజగిత్యాల జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 5 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య వార్డు నాయకులు ఎల్జీ రమేష్, కృష్ణారావు,తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**-హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, నేటి కేసరి, జూన్ 24:**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం తిమ్మరాని పహాడ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడు తూ..... చెన్నారావుపేట మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. చెన్నరావుపేట మండలంలోని ప్రతి తండా, గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో పనిచేసిన అని తెలిపారు. గెలిచిన ఎమ్మెల్యే తన సొంత మండలానికి 18 నెలల కాలంలో ప్రత్యేకంగా ఎన్ని నిధులు తెచ్చాడో ప్రెస్ మీట్ ద్వారా ప్రజలకు చెప్పాలి అని ఎద్దేవా చేశారు.చెన్నారావుపేట మండలంలోని పది తండాలకు బీటీ రోడ్లను 9 కోట్లతో మంజూరు చేస్తే నేడు వాటన్నింటినీ రద్దు చేసిన ఘనత గెలిచిన ఎమ్మెల్యేది అని అన్నారు. సొంత ఏజెన్సీ కోసం, కాంట్రాక్టర్ పనుల కోసం తండాలకు మంజూరైన బీటీ రోడ్లను రద్దు చేశారు అని, నేను తెచ్చిన నిధులతోనే గెలిచిన ఎమ్మెల్యే, బీటీ రోడ్ల పనులు చేస్తున్నాడు అని తెలిపారు. నేను మంజూరు చేసిన బ్రిడ్జిలను చెక్ డ్యాములను బీటీ రోడ్లను కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారు అని అన్నారు. చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయాల కోసం ఓట్ల కోసం ప్రజలను వాడుకుంటున్నారు తెలిపారు. నేను ఓటమి చెందినప్పుడు బాధపడలేదు కానీ ఇప్పుడు అభివృద్ధి నిలిచిపోయినందుకు బాధపడుతున్నాను అని అన్నారు.నాడు నేను శాసనసభ్యుడి గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి ఇరిగేషన్ మరియు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ల ద్వారా ప్రత్యేక జీవో నెంబర్ 396 %ు% 20 ద్వారా బ్రిడ్జిల నిర్మాణానికి 35 కోట్లా రూపాయల నిధులు తీసుకు రావడం జరిగింది అని తెలిపారు. నాడు అసాధ్యం అనుకున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మొండి పట్టుదలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటర్ స్టేట్ పర్మిషన్ తీసుకొని హైడ్రాలిక్ క్లియరెన్సతోపాటు అన్ని అనుమతులను తీసుకువచ్చాను అని తెలిపారు. రెండు మండలాలను అనుసంధానం చేస్తూ మూడు వారదుల నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు తీసుకువచ్చినా కూడా, 18 నెలలు గడిచినా కూడా బ్రిడ్జిల్లా పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల దీవెనలతో కే.సి.ఆర్ అసీస్సులతో గెలిచిన అనతి కాలంలోనే ఎన్నడూ లేని విధంగా చెన్నారావుపేట మండలాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించిన ఘనత నాది అని అన్నారు. పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు, జిల్లాహాస్పిటల్ %ు% మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కళాశాల హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ , ఎస్ సి, ఎస్టి, బిసి పాఠశాలలు ,కళాశాలలు ఏర్పాటు చేశాం చెన్నారావుపేట మండల కేంద్రంలో డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ కు నిధులు,రైతు వేదికలు,గోదాములు, పల్లె దావకానలు, వివిధ గ్రామాలకు డబుల్ రోడ్లు,బీటీ రోడ్లు, సిసి రోడ్లతో పాటు , చెక్ డ్యాం కం..బ్రిడ్జి లాంటి చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులను చేశాం ..ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చినా ఆరు గ్యారెంటీలు 420 హామీల పైన ప్రజలు నిలదీయాలి గ్రామాలలో, తండాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చి, సంక్షేమ పథకాల పేరుతో ఎన్నికల్లో లబ్ధి పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారు.. చెన్నరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తున్నారు వారికి నా అభినందనలు, కృతజ్ఞతలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు , మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా మరియు యువజన సంఘాల బాధ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# "పోతారెడ్డిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు కరువు"

**-: చెట్ల కింద విద్యా బోధన ,-: ఇప్పటివరకు వంటగదిలేని వైనం,-: చెట్ల కిందనే వంటలు బండి విద్యార్థిని విద్యార్థులకు వడ్డించడం**
**-: పాఠశాలలో టాయిలెట్స్ కూడా లేని దుస్థితి**
**-: నూతన పాఠశాలభవనం పిల్లర్ లకే పరిమితం**







**నేటి కేసరి,అక్కర్ పేట భూంపల్లి, 23-06-25.**
గ్రామాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారింది సరైన వసతుల కల్పన లేక సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తగినన్ని సౌకర్యాలు లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.అలాగే చెట్ల కింద విద్యా బోధన,ఉన్న పాఠశాల గదులు సరిపోకపోవడం, మధ్యాహ్న భోజనానికి సంబంధించి శాశ్వతమైన వంటశాల గది లేకపోవడం,అలాగే కనీసం టాయిలెట్స్ కూడా లేని దుస్థితి పాఠశాలలో ఏర్పడడంతో కొన్ని నెలల క్రితం అన్ని సౌకర్యాలతో కూడిన నూతన భవన నిర్మాణం చేపట్టినా కారణాలు ఏమైనా కావచ్చు కానీ ఆ భవనం కాస్త పిల్లర్ లకే పరిమితమైంది.దీనితో విద్యార్థినీ విద్యార్థుల అవస్థలను చూసి వారి వారి తల్లిదండ్రులు,అలాగే పాఠశాల బృందం,మండలం, నియోజకవర్గం,జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిర్మాణ దశలో ఉన్న నూతన పాఠశాల భవనాన్ని పూర్తిచేసి అలాగే కనీస వసతులను కల్పించి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అభివృద్ధి చేయాలని గ్రామ పెద్దలు,పలు పార్టీల నాయకులు ప్రజలు కోరుతున్నారు.

# జగిత్యాల జిల్లా చేనేత ఐక్య వేదిక అధ్యక్షురాలుగా మామిడాల హరిణి

**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**
చేనేత ఐక్యవేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షురాలుగా మామిడాల హరిణిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ తెలిపారు.ఈ నియామక పత్రాన్ని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం చైర్మన్ గాజుల గంగమల్లేశం సోమవారం రోజున అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల సురేష్ కి రాష్ట్ర యూత్ కార్యదర్శి గాజుల మల్లేశం కి హరిణి కృతజ్ఞతలు తెలిపారు.



# సారంగాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గీతా

**శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతూ**

**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**
జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఎస్సై గా బదిలీపై వచ్చిన పాకాల గీతా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జిల్లాలో 8మంది ఎస్సై లు బదిలీ కాగా జగిత్యాల- 2 ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి. గీతారెడ్డి సారంగాపూర్ కు బదిలీ అయ్యారు.దాంతో ఆమే బాధ్యతలు సోమవారం రోజున స్వీకరించారుఈ కార్యక్రమంలో ఎస్సై గీతా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతానన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికడుతానని చెప్పారు.యువత చెడు అలవాట్లకు పోయి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఎస్సై గీతా సూచించారు.



# జిల్లాలో అన్ని పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందాలి

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



**సిద్దిపేట నేటి కేసరి 23**
సోమవారం ఉదయం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో బడిబాట, వేసవి కాలంలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్య పుస్తకాల పంపిణీ, యూనిఫామ్ పంపిణీ, టి ఓ ఎస్ ఎస్, యు ఎల్ ఎల్ ఏ ఎస్ మరియు పదవతరగతిలో సాధించిన ఫలితాలు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఉపాధ్యాయులందరు సమయపాలన పాటిస్తూ, విద్యార్థుల కు కృత్యాధార బోధన నిర్వహిస్తూ క్లిష్టమైన అంశాలు సులువుగా అర్థమయ్యేలా,ముఖ్యంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యాసనా ఫలితాల ఆధారిత బోధన నిర్వహంపబడేలా దిశానిర్దేశం చేశారు.ఇట్టి విషయాల పట్ల మండల విద్యాధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు.తగు రీతిలో సమీక్షలు నిర్వహిస్తూ ఖచ్చితమైన మానిటరింగ్ పోటోకాల్స్ పాటించాలని, ఈ విషయం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం దృష్టికి వచ్చినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇట్టి సమాచా సమావేశంలో డిఐఈఓ రవీందర్రెడ్డి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, సమగ్రశిక్ష కోఆర్డినేటర్లు, 26 మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

**-కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు.**
**-ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ డిమాండ్.**



**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కోర్టు కు ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరయ్యారు.2022 ఆగస్టు 3న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన సందర్భంగా జాతీయ రహదారు దిగ్బంధాంలో భాగంగా కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేయడం జరిగింది. దిగ్బంధం చేస్తున్న సమయంలో మల్యాల పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఏ1 మీసాల సాయిలు, ఏ 2 నక్క సతీష్, ఏ 3 సురుగు శ్రీనివాస్ ఏ4 బొల్లె అనిల్, ఏ5 నలవాల వినోద్, ఏ6 బెజ్జంకి శ్రీనివాస్, ఏ7 దొనకొండ నరేష్, ఏ 8 కట్కూరి కరుణాకర్ లపై కేసు నమోదు అయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలో సోమవారం స్థానిక కోర్టుకు హాజరయ్యారు. నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని, న్యాయబద్ధమైన మా పోరాటాన్ని అణచి వేయడానికై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**నేటి కేసరి జగిత్యాల జూన్ 23 :**
జనసంఘ్ వ్యవస్థాపకుడు, ఈ నాటి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఆదర్శవంతుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు నాయకులు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1934లో 33 సం౹౹రాలకే కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్గా నియమితులైనారు, కలకత్తా హై కోర్టులో అడ్వకేట్.గా పనిచేశారు నెహ్రూ నాయకత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేశారు అన్నారు. దేశంలోనే తొలి హిందూ వాద పార్టీగా జన సంఘ్ స్థాపించారని తెలిపారు. 14సం౹౹రాల రాజకీయ జీవితంలో రెండు దేశాలు, రెండు ప్రధానులు రెండు గుర్తులు ఒక దేశంలో పనిచేయవు అని ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహనీయుడని సూచించారు. ఈనాటికీ కూడా ఆ మహనీయుని స్మరించుకున్న భారతీయ జనతా పార్టీ భారతదేశంలో 2015లో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ ని ప్రారంభించింది అన్నారు.ఇందులో భాగంగా 300ల రూర్బన్ ప్రాంతాలని పట్టణ కేంద్రాలుగా తిర్చిదిద్ది మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి , పుప్పాల సత్యనారాయణ, చీట్ల గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెళ్ళి కాశీనాదం, సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పొచ్చామల్లు,నారెందులా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బండి సత్యనారాయన, ఎడమల వెంకట్ రెడ్డి, దొనకంటి రాజేశ్వర్ రావు, రామచంద్రం, మహేష్ సంపత్ రావు, కొత్తకొండ బలన్నా, వీరన్న , బోందుకురి శ్రీనివాస్,గొల్లపల్లి సత్యనారాయన గౌడ్, బ్రహ్మం పల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండలంలో రూ.28 కోట్ల ఉపాధి పనులు

**-సామాజిక ఆడిట్ లో తెలిపిన ఏపిడీ మదన్మోహన్**



**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**
జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలంలో రూ కోట్ల రూపాయల ఉపాధిహామీ పథకంలో పనులు జరిగాయని డీఆర్డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మధన్మోహన్ తెలిపారు.బుగ్గారం మండల కేంద్రంలో నాలుగవ విడత సామాజిక తనిఖీ సభను సోమవారం రోజున అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏప్రిల్, 2024 నుండి మర్చి 2025 వరకు బుగ్గారం మండలంలోనీ అన్ని గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరిగిన అన్ని పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ నిర్వహించామని మదన్మోహన్ తెలిపారు.సామాజిక తనిఖీలు మొత్తం పనుల వ్యయం రూ 28. 92 కోట్లు కాగా మెటీరియల్ పేమెంట్ రూ 96. 72 లక్షలు, వేజ్ పేమెంట్ రూ 27. 96 కోట్ల రూపాయలనీ ఆయన వివరించారుఈ కార్యక్రమంలో అంబుడ్స్ పర్సన్ కృష్ణారెడ్డి , అసిస్టెంట్ డివివో దేవేందర్ రెడ్డి , ఎస్ఆర్పి తిరుపతి , ఎంపీడీవో అఫ్జల్ మియా , ఏపీవో సృజన్ , పిఆర్ ఏ ఈ మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, టి ఏ లు, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు,మేట్లు, సోషల్ ఆడిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 22 మందికి ? 40,000/- వేల రూపాయల జరిమానా

**సిద్దిపేట నేటి కేసరి 23**
సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 22 మందికి ? 40,000/- వేల రూపాయల జరిమానా సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 22 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగాసోమవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 22 మందికి ?40,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# జిల్లా అభివృద్ధికి అందరం కలిసి పని చేయాలి

**సిద్దిపేట నేటి కేసరి 23**
సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హైమద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు.అంతకు ముందు ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజావాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం మరియు పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై సదభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు మీ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమానికి 186 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యంగ్ పబ్లిషింగ్

తెలుగు పబ్లిషింగ్ రంగంలో గత ఐదేళ్ళలో యువతరం నుంచి కొత్త పబ్లిషర్లు వచ్చారు. వీరు అటు పాత తరాన్ని, ఇటు కొత్త తరాన్ని సమన్వయం చేస్తూ పుస్తకాలు వేస్తున్నారు. సొంత అభిరుచులతో, దృక్పథాలతో తెలుగు ప్రచురణ రంగాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రచురణ రంగంలో వారి తొలి అడుగుల గురించి, వారి భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకునే ప్రయత్నం ఇది.

కొత్త తరం నుంచి కొత్త పాఠకులను తీసుకొచ్చాం.. ఎక్కువ మందిని తెలుగులో చదవడానికి ప్రోత్సహించడం అనే స్పష్టమైన లక్ష్యం నాది. సేపియన్ స్టోరీస్ మాతృ సంస్థగా, 'అజు పబ్లికేషన్స్' ఇంప్రింట్ 2022లో ప్రారంభమైంది. 2024లో మా పుస్తకాలలో ఒకటైన 'అమ్మ డైరీలో కొన్ని పేజీలు' నవల (రచయిత: రవి మంత్రి) కేవలం ఎనిమిది నెలల్లోనే 1.75లక్షల కాపీలు అమ్ముడై, భారతీయ భాషలన్నిటిలోనూ ఎక్కువగా అమ్ముడైన ఫిక్షన్ పుస్తకంగా పేరు తెచ్చుకుంది. కాంటెంపరరీ, రీజినల్ స్టోరీస్‌కీ, స్టోరీటెల్లింగ్‌కీ ఉన్న బలాన్ని నమ్మినందుకు ఒక నేషనల్ బెస్ట్ సెల్లర్‌ని ఇవ్వటంతోపాటు, వేలమంది తెలుగువాళ్లతో వారి మొదటి పుస్తకాన్ని చదివించాం. కొత్త తరం నుంచి కొత్త పాఠకులని తయారు చేశాం. పాఠకులు ఉన్నారనీ, వారి అభిరుచికి తగిన పుస్తకాలను వాళ్లవరకు చేర్చాల్సిన పని పబ్లిషర్లదేననీ ఈ విజయం మాకు నేర్పింది. మేము ఇప్పటిదాకా ప్రచురించిన 23 పుస్తకాల్లో మధురాంతకం నరేంద్ర, వసీరా, అఫ్సర్, పూడూరి రాజిరెడ్డి, చిలుకూరి రామ ఉమామహేశ్వర శర్మ, వి. రాజారామ్మోహనరావు, శాంతి ప్రబోధ వంటి సీనియర్ రచయితలతోపాటు నేటి సాహిత్య సంభాషణను మారుస్తున్న రవి మంత్రి, మల్లికార్జున్, ఎస్.ఎం. గౌస్, ఇందుకూరి సీతారామరాజు, సాయి కౌలూరి, సాంబశివ తడవర్తి, అఖిల కొనకంచి, ప్రసాద్ రామతోట, శ్రీకాంత్ మిర్యాల, హర్షవర్ధన్ వంటి కొత్త రచయితలు కూడా ఉన్నారు. ఇతర భాషల నుంచి తెలుగులోకి, తెలుగు నుంచి ఇతర భాషల్లోకి అనువాదాలు ప్రచురించడంపైన కూడా దృష్టి పెడుతున్నాం. తెలుగు భాషను అక్కున పెట్టుకుంటూనే స్థలకాలాలకు అతీతంగా ఎదిగే ఒక సాహిత్య ఒరవడి సృష్టించాలనే ఉత్సాహంతో ముందుకెళ్తున్నాం.

కొత్త తరానికి సరికొత్త అనువాదాలు.. ఒక కాలంలో తెలుగు నేలను రష్యన్ సాహిత్యం ప్రభావితం చేసినట్టుగా మరే సాహిత్యం చేయలేదు. ఇది రెండు మూడు తరాలను ప్రగతిశీల సాహిత్యం వైపు తీసుకువచ్చింది. అదే ప్రభావం నా మీదా ఉంది. అనువాద సాహిత్యంలో ఉండే భాష నాకు నచ్చేది, కానీ తరువాత నాకు కొత్తగా పరిచయమైన వాళ్ళకు ఆ పుస్తకాలు ఇచ్చి చదవమని అన్నప్పుడు 'ఈ భాష అర్థం కాలేదు' అని పక్కన పెట్టేశారు. కాలంతో పాటుగా భాషలో కూడా వచ్చిన మార్పు వల్ల అప్పటి భాషా పదాలని ఈనాటి పిల్లలు అందుకోలేక ఇబ్బంది పడుతున్నారనిపించింది. వాటిని సరిచేసి ఈ తరానికి ఆ సాహిత్యం అందించడానికి చేసిన ప్రయత్నమే ఎన్నెలపిట్ట పబ్లికేషన్స్. ప్రచురణ లోకి వచ్చిన తరవాత ఒక్క కాల్పనిక సాహిత్యం మాత్రమే ప్రచురించాలి అనుకోవడం లేదు. ఫిక్షన్‌తో పాటు సామాజిక విషయాలను అర్థం చేయించే పుస్తకాలూ కూడా అంతే అవసరం. అందులో భాగంగా అంబేద్కర్ 'కులం పుట్టుక %-% నిర్మూలన' పుస్తకం తీసుకువచ్చాం. ఇది ఐదువేల కాపీల వరకు అమ్ముడైంది. అంతమంది కొత్త పాఠకులకు అంబేద్కర్ రచనని అందించామనీ, ఆయన కృషిని జనాలకు మరింత దగ్గర చేసే ప్రయత్నంలో మేమూ చిన్న అడుగు వేశామనీ తృప్తి కలిగింది. రాబోయే ఈ సంవత్సర కాలంలో సాహిత్య విమర్శ, యువ కవుల కవిత్వం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం. దేశీయ, బయట దేశాల సాహిత్యాన్ని, సామాజిక విషయాలు అర్థం చేయించే సాహిత్యాన్ని పాఠకులకు దగ్గర చేయా లన్నదే ఎన్నెలపిట్ట ఆలోచనా, ప్రయత్నమూ కూడా.

నేటివ్ సృజనాత్మకతని దొరకబుచ్చుకునే గోస.. ముద్దుకృష్ణ గారి వలే వచన కవిత్వానికి పరిమితమై 'వైతాళికులు' వంటి మరొక సంపుటి అచ్చు వేయాలని కుతూహల పడ్డాం. సంపాదకత్వం మాదేనన్నమాట. అందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో మనమే ఆ పని చేద్దామనుకుని 2021లో 'హెూరు'ను ప్రారంభించాం. ఆలస్యమైనా అది అచ్చుకు సిద్ధమైంది. కొత్తగా రాస్తూన్న వాళ్ళ కవిత్వాన్ని ప్రచురించాలన్నది మరొక బలీయమైన కోరిక. 'గాంధారి వాన', '1818' వంటి మా రచనలు గాక 'మా నాయిన పాట' (సుంకర గోపాలయ్య), 'గచ్చెంసెట్టుకి అటూ ఇటూ' (పాయల మురళీకృష్ణ), 'ఇయ్యాల ఊళ్ళో' (గూండ్ల వెంకట నారాయణ), 'కుందుర్తి కవిత్వం' కవిత్వ సంపుటాలతోపాటు, 'ఆల్టర్ ఈగో' (బహుశా వేణుగోపాల్) కథల సంపుటి ప్రచురించాం. పాపులిజం కన్నా కాలానుగుణమైన నేటివ్ సృజనాత్మకతని దొరకబుచ్చుకునే గోస పడుతున్నాం. ప్రచార సంరంభాల కన్నా భావజాల సారూప్యత ఉన్న మిత్రుల సహకారంతో ముందుకు వెళ్తు న్నాం. ఒన్%-%-టూ%-%-ఒన్ కాంటాక్టే మా పుస్తకాల పంపిణీకి కీలకం. కుందుర్తి సమగ్ర కవిత్వం పూర్తిగా అమ్ముడుపోవడం ఈ తరం చదువరితనానికి నిదర్శనం. జి. వెంకటకృష్ణ సమగ్ర కవిత్వ సంపుటి, ఫైజ్ అహ్మద్ ఫైజ్ కవిత్వానికి జి.ఎన్. సాయిబాబా అనువాదం, పెళ్ళూరు సునీల్ కవిత్వ సంపుటి, ఒక కవిత్వ విమర్శ వ్యాసాల సంకలనం... మొదలైనవి ప్రచురించే పనిలో ఉన్నాం. ఈ పని మొత్తానికీ నాటి 'కవిత్వం ప్రచురణలు' త్రిపురనేని శ్రీనివాస్ మాకు ఎప్పటికీ స్ఫూర్తి.

చరిత్రలో ఈ కాలాన్ని నిలిపే రచనలు తేవాలన్నది లక్ష్యం.. "నువ్వు చదవాలనుకున్న పుస్తకం ఎవరూ రాయకపోయుంటే, నువ్వే రాయి" అన్న టోనీ మారిసన్ ఉవాచనే "నువ్వు చదవాలనుకుంటున్న పుస్తకం ఎవరూ వేయకపోతుంటే నువ్వే అచ్చేయ్" అని మాకు ప్రేరణగా మార్చు కున్నాం. మన చుట్టూ జరుగుతున్న కథనాలు, మనం అణచిపెట్టినా బయటకు పొంగుకొచ్చే భావోద్వేగాలు, మనం ఊహించడానికే హడలుతున్న భవిష్యత్తు దారుణాల అంచనాలు, మన గతాన్ని ప్రస్తుతంలోకి తీసుకొచ్చే అనువాదాలు... చరిత్రలో ఈ కాలాన్ని నిలుపుతూ ఇప్పటివారు మాత్రమే చేయగల రచనలు... ఇలాంటి పుస్తకాలు మా లక్ష్యం. చేతి లోకి తీసుకోవాలనిపించే కవర్ డిజైన్, కళ్ళకు ఇంపుగా ఉండే అక్షరాలు, చదివేసి పక్కకు పెట్టేశాక కూడా లోలోపల తిరుగాడే కథలు, కథనాలు వీటి చుట్టూనే మా తాపత్రయం అంతా! ద్రవ్యోల్బణం ఎంత గిచ్చుతున్నా అబ్బా- అయ్యో అనుకుంటూ సాగిపోతూ, పుస్తకాల కొనుగోలు విషయంలో మాత్రం "పేజీకి ఇంతకన్నా పెట్టేది లేదు" అని బుసలు కొట్టే సమాజం మనది కాబట్టి, రేటుని ఒక రేంజ్ దాటనివ్వకుండా ఉంచడానికి పడే తంటాలు వేరే. మూడేళ్ళల్లో ఎనిమిది పుస్తకాలు తెచ్చాం. మంటో, అమృతా ప్రీతమ్, హమీద్ దల్వాయి, నైనా దేవి, విద్యా రావ్?లను తెలుగు పాఠకులకు మాదైన రీతిలో పరిచయం చేశాం. ముళ్ళపూడి శ్రీదేవి, అక్కినేని కుటుంబరావు రచనలుబీ ఓల్గా, పూర్ణిమ చేసిన అనువాదాలు ప్రచురించాం. ఈ ఏడాది తమిళ, కన్నడ, ఇంగ్లీష్ రచనల అనువాదాలు తెస్తున్నాం. అందులో ఒక గ్రాఫిక్ నవల కూడా ఉంది! ఒక పాపులర్-సైన్స్ పుస్తకం కూడా రాబోతుంది. అంతర్జాతీయ ప్రచురణల అనువాదం తీసుకోవాలన్న ప్రయత్నాలూ జరుగుతున్నాయి.

బతుకు లోంచి రాలిన శకలమైతే చాలు.. ఎందుకు ఇదంతా? అంటే, సరైన సమాధానం లేదు. కానీ కారణాలున్నాయి. చెల్లాచెదురవుతోన్న కాలాన్ని కుప్పగా పోసుకోడానికి ఇదో మార్గంగా అనిపించిందేమో. ఇష్టమైన వ్యాపకం కనుక, ఇటు రావాలనిపించిందేమో. కానీ, స్పష్టంగానే ఉన్నాం. అనవసరాన్ని వడపోసి, అవసరాన్ని మాత్రమే మీ ముందుకు తెస్తాం. అక్షరదోషాలూ, అన్వయదోషాలూ లేని నిఖార్సైన పుస్తకాన్ని చేతిలో పెడతాం. ఎలాంటి పుస్తకాలు వేయాలన్న ప్రశ్న వేసుకున్నాం. పుస్తకం లోని ఏదో ఒక సందర్భం... భూమ్మీద ఉన్న సమస్త అసమానతల్లోని ఏదో ఒక అసమానతకు ఎదురు నిలబడాలి. ఏ డిస్క్రిమినేషనూ లేని హాయిని పంచాలి. జానా్రల పట్టింపు లేదు. రేషనల్‌గా ఉంటే చాలు, బతుకులోంచి రాలిన శకలమైతే చాలు. ఈ లోకం ఎవరికి అన్యాయం చేసిందో, ఎవరినైతే మాట్లాడకుండా చేసిందో... వాళ్ళని అచ్చులో ఉంచడమే మా ప్రాధాన్యత. ఈ ఏడాదే తొలి ప్రయత్నంగా కొత్త రచయితలు శరత్ %-% మెట్ల కలిసి రాసిన 'తిమ్మిరి బిళ్లలు %-% తొడపాశాలు' పుస్తకం వేశాం. రెండు ఎడిషన్లు అయిపోయాయి. ఇటీవలే ఝాన్సీ పాపుదేశి అనువాదం చేసిన నవలను 'పరువు' పేరుతో ప్రచురించాం. ఈ నవలది బాధితుల పక్షం, బలమైన గొంతు. అత్యంత త్వరలో సుజాత వేల్పూరి 'పల్నాడు కథలు' రెండో ఎడిషనూ, బండ్లమూడి స్వాతికుమారి కథలూ, మానస చామర్తి వచనమూ రాబోతున్నాయి.

అమ్మాయిల నుంచి మరిన్ని పుస్తకాలు రావాలి.. నేను 'లెటర్స్ టు లవ్', 'కడలి కథలు', 'చిక్ లిట్' అనే మూడు పుస్తకాలు రాసాను, 'మస్టర్డ్' అనే పుస్తకానికి సంపాదకత్వం వహించాను. ఒకరోజు తెలుగులో మహిళా పబ్లిషర్స్ ఎవరున్నారు అని లిస్ట్ తీస్తే నాకు కనబడిన అంకె నన్ను షాక్‌కి గురి చేసింది. మహిళలు ఎక్కువమంది ఈ రంగంలో దిగే ధైర్యం చేయట్లేదు అనే విషయం అర్థమైంది. మరి నా దగ్గరకు ఆడపిల్లలు వచ్చి, "అక్కా మేము ఒక పుస్తకం రాశాము, దీన్ని పబ్లిష్ ఎలా చేయించాలి" అని అడిగినప్పుడు, అరే నేనూ ఒక పబ్లిషర్‌ను అయితే, నాలాంటి ఇంకెంతో మంది రైటర్స్, ముఖ్యంగా అమ్మాయిలకు కొన్ని మంచి పుస్తకాలను బయటకు తీసుకురావడంలో సాయం చేసినదాన్ని అవుతాను కదా అనిపించింది. 'కడలి రైట్స్ అండ్ పబ్లికేషన్స్' అనే ప్రచురణ సంస్థని 2024లో స్థాపించాను. నా ఉద్దేశ్యం ఒకటే, మంచి పుస్తకాలు, ముఖ్యంగా అమ్మాయిల నుంచి మరిన్ని మంచి పుస్తకాలు తీసుకురావాలి. వాళ్ల రాయల్టీలు వాళ్ళకి ప్రతి పైసా అందించాలి. పుస్తకం క్వాలిటీలో రాజీ పడకుండా పని చేయాలి. వచ్చే బుక్ ఫెయిర్ లోపు మా 'కడలి రైట్స్ అండ్ పబ్లికేషన్స్' నుంచి కనీసం పది పుస్తకాలైనా తీసుకురావాలనుకుంటున్నాం. రచనలకు, ముఖ్యంగా అమ్మాయిలకు ఇదే మా ఓపెన్ ఇన్విటేషన్. మంచి కంటెంట్ ఉంటే, అక్షరరూపం ఇవ్వండి. పుస్తకరూపం మేమిస్తాం.

'ఫ్రీవర్స్ ఫ్రంట్' మరుగున పడకూడదని...తాతగారు కుందుర్తి ఆంజనేయులు, శీలా వీర్రాజు కలిసి 'ఫ్రీవర్స్ ఫ్రంట్ ప్రచురణలు' మొదలుపెట్టారు. దాన్ని మరుగున పడనివ్వకుండా చూడాలని నాకు గట్టిగా ఉంది. నా కవితా సంపుటి 'జస్ట్ ఏ హౌజ్ వైఫ్' ఫ్రీవర్స్ ఫ్రంట్ పబ్లికేషన్స్ పేరు మీద గత ఏడాది ప్రచురించాను. అలాగే నేనూ, శీలా సుభద్రాదేవి గారు నడుపుతున్న వాట్సాప్ గ్రూప్‌లో బహుమతి కవితల్ని 'ఆనవాళ్లు 2023' పేరుతో ప్రచురించాం. ప్రతీ ఏడాది ఇలాంటి సంకలనం తేవాలని ఉంది. కవిత్వం కోసం ఎప్పుడూ నిరంతరాయంగా పని చేయాలని, యువకవులతో శక్తివంతమైన కవితా సంపుటులు తేవాలన్నది నా ఆకాంక్ష.

-ఎడిటర్

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు 61 - జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**






**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 61 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత కోసం తపించిన ఆ మహానేత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

### ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు

**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ జూన్ 23** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా దేశ ఐక్యత కోసం పరితపించిన ఆ మహానేతకు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ఆధునిక భారతదేశపు గొప్ప జాతీయవాది, రాజనీతిజ్ఞుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6 కలకత్తాలో జన్మించారు. 1921 లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ ప్రెసిడెన్సీ కళాశాల నుంచి ఇంగ్లీష్ లో బి.ఎ. పట్టభద్రుడయారు. 1937-41 మధ్య కృషక్ ప్రజా పార్టీ - ముస్లిం లీగ్ సంకీర్ణ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నారు. హిందువుల ప్రతినిధిగా హిందూ మహాసభలో చేరి, 1944లో హిందూ మహాసభ అధ్యక్షుడయారు. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినపుడు ఆయన కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి అయ్యారు. లియాకత్ అలీ ఖాన్ తో కుదుర్చుకున్న ఒప్పందంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ 1950 ఏప్రిల్ 6 మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1951 అక్టోబర్ 21న భారతీయ జనసంఘ్ పార్టీ ఏర్పాటు చేసి, ఆ పార్టీకి అధ్యక్షుడయ్యారు. భారతదేశంలో జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన ఏకైక రాజకీయ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ ని తెలిపారు. 2019 డిసెంబర్ 6న జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే రాజ్యాంగ అధికరణం 370ని రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయం సాకారమైందన్నారు. కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దు కోసం గురుజీ పోరాటాన్ని ప్రారంభించగా, శ్యామా ప్రసాద్ ముఖర్జీ ముందు తీసుకెళ్లారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 'ఏక్ దేశ్ మే, దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషన్ నహీ చలేగా' ( ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలకు స్థానం లేదని) ఉద్ఘాటిస్తూ ఉధృతంగా పోరాడారు. భారత్ లో కాశ్మీర్ ను విలీనం చేయాలన్న పిలుపు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతిధ్వనించేలా శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోరాడారు. ఆ రోజుల్లో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోకి ప్రవేశించడానికి అనుమతి అవసరం. ఈ ఆంక్షలను ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించి, అనుమతి లేకుండా ఢీల్లీ నుంచి కాశ్మీర్ లోకి ప్రవేశించేందుకు బయలుదేరి, కాశ్మీర్ లో అడుగు పెట్టగానే పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. జైలు గదిలో పరిస్థితులు సరిగా లేక ఆరోగ్యం క్షీణించి, సరైన వైద్యం అందకపోవడంతో వాతావరణ పరిస్థితులు, ప్రజల నుంచి దూరం కావడం వంటివన్నీ ఆయనను మానసికంగా, శారీరకంగా కుగదీశాయి. 1953 జూన్ 23 డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అనుమానాస్పద పరిస్థితుల్లో జైలులోనే మరణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లుగా పార్లమెంటులో 3 నుంచి 300 వరకు మన ప్రయాణం చాలా వరకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వల్లనే సాధ్యమైంది. ఆయన విజ్ఞానాన్ని, అరమరికలు లేని



తీరును, దృక్పథాన్ని ఆయన మిత్రులతో పాటు శత్రువులు మెచ్చుకున్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీకి బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ వినమ్ర పూర్వకంగా నివాళులు అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు బోనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, కాదాసు నర్సయ్య, అశాడపు శ్రీనివాస్,హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వేల్పుల నాగార్జున్, వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, మండల కార్యదర్శులు బసిరెడ్డి రాకేష్ రెడ్డి, బానోతు అనిల్ నాయక్, మహిళా మోర్చా నాయకురాలు మేడవేని స్వరూప, కుంట స్వప్న, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, బూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, బీజేపీ నాయకులు అబ్బిడి లింగారెడ్డి, లింగాల శ్రావణ్, నల్లా కుమార్, వొద్దుల అశోక్, సిరికొండ రమేష్, దాసరి లక్ష్మీ నారాయణ, మల్లెత్తుల మహేష్, నాయకులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి ను మర్యాద పూర్వకంగా కలిసిన మహంత్ అర్జున్



**నేటి కేసరి మంచిర్యాల జూన్ 23** మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు అర్జున్ కుమార్ వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు, ప్రజా వ్యవహారాలు వేం నరేందర్ రెడ్డిని మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు మహంత్ అర్జున్ కుమార్, హైదరాబాదులో సోమవారం రోజున సెక్రటరీ నందు మర్యాదపూర్వకంగా కలిశారు.

## క్రీడలతో చదువులో ఏకాగ్రత పెంపొందుతుంది

**రోజు కొంత సమయం వ్యాయామం, -క్రీడలకు కేటాయించుకోవాలీ**
**ఒలంపిక్ డే రన్-2025 -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**నేటి కేసరి మంచిర్యాల జూన్ 23** క్రీడలతో విద్యార్థులలో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఒలంపిక్ డే రన్-2025కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నిర్వహించిన రన్లో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హన్మంతరెడ్డి, ఎ.సి.పి. ప్రకాష్, షెడ్యూల్డ్ కులముల సహకారసంస్థ ఈ.డి. దుర్గాప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుక్రీడలలో రాణించాలని, క్రీడలతో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. ప్రతి రోజు కొంత సమయం వ్యాయామం,క్రీడలకు కేటాయించుకోవాలని, తద్వారా శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారని తెలిపారు. క్రీడలతో నాయకత్వలక్షణాలు అలవడుతాయని, స్నేహభావం పెరుగుతుందని, గెలుపు-ఓటములను సమానంగా తీసుకొనే నిబద్ధత కలుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. ప్రమోద్రావు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,పాల్గొన్నారు.

## రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే: జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**నేటి కేసరి జగిత్యాల జూన్ 23 :** డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో జిల్లా లో ఉన్న విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో బాగంగా సోమవారం రోజున స్థానిక జిల్లా కేంద్రంలో గల మానస స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ సూచించారు.డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు.మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉన్నాయి. అధిక ఒత్తిడి నియంత్రణ కోసం మత్తు పదార్థాలను తీసుకోవద్దు అని, సన్నిహితుల ఒత్తిడితో చెడు మార్గాల వైపు అడుగు వెయ్యరాదు అన్నరు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని సూచించారు.ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. అననంతరం మాదాక ద్రవ్యల వినియోగం వల్ల కలిగే అనర్థలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. మేము డ్రగ్స్ తీసుకొము బంధుమిత్రులు చుట్టుపక్కల వారు స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**– అదనపు కలెక్టర్ వేణుగోపాల్.**

**నేటి కేసరి పాల్వంచ జూన్ 23**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.**

పాల్వంచకు చెందిన మడిపల్లి నందిని w/o అశోక్ తాను మూగా మరియు చెవులు కూడా వినపడవు అని తాను పదో తరగతి వరకు చదువుకున్నానని, నిరుపేద అయిన తనకు సొంత ఇల్లు లేదని, కుటుంబ పోషణ కోసం ఏదైనా ప్రభుత్వ ఆఫీసులో చిన్నపాటి ఉద్యోగం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు.పాల్వంచ మండలం రంగాపురం గ్రామానికి చెందిన బానోతు ఉపేందర్ తమది నిరుపేద కుటుంబమని, తమ కుమారుడికి గురుకులంలో సీటు కోసం టీ జి సెట్ పరీక్ష రాయాలని తెలియదని తమకు దగ్గరలో ఉన్న భద్రాచలం బీసీ గురుకుల వసతి గృహంలో ఆరో తరగతి అడ్మిషన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారికి ఎండార్స్ చేశారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లు %o/శీ% హుస్సేన్ లక్ష్మీపురం గ్రామంలో చిన్న తరహా పరిశ్రమలో సుమారు 1000 మంది కార్మికులు నివసిస్తున్నారని, వారి అవసరాలు తీర్చడం కోసం లక్ష్మీపురం గ్రామంలో సంత నిర్వహణకు పంచాయతీ వారు అనుమతి ఇచ్చారని, బూర్గంపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు పోలీసు శాఖ పర్యవేక్షణ కొరకు దరఖాస్తు చేసిన సదరు పోలీసు శాఖ అధికారులు స్థల పరిశీలన చేయడం లేదని అనేకసార్లు లక్ష్మీపురం సంత అనుమతి కోసం పోలీసు శాఖ వారిని సంప్రదించటం జరిగిందని కావున సమస్యను పరిష్కరించి పోలీసు వారు స్థలం పరిశీలన జరిపి సంత పెట్టుకొనుటకు అనుమతించే విధంగా చర్యలు చేపట్టగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఓ ఎస్ డి కి ఎండార్స్ చేశారు.అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ బి. జి కొత్తూరు గ్రామానికి చెందిన మద్రి కృష్ణారెడ్డి s/o వెంకటరెడ్డి అశ్వాపురం మండలం నెల్లిపాక రెవిన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 433/8 0-30 కుంటలను బి. జి కొత్తూరు గ్రామం వాస్తవ్యులు అయినా మద్రి సోమిరెడ్డి s/ o నారాయణ రెడ్డి గారి దగ్గర 17.07.2019 నా క్రయం పొంది మరియు సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం బూర్గంపాడు నందున తన పేరున రిజిస్ట్రేషన్ కాబడినదని కావున తన స్వాధీనంలో గల భూమికి రెవెన్యూ వారి నుండి తన పేరు న పట్టాదారు పాసుబుక్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం అశ్వాపురం తాసిల్దార్ కి ఎండార్స్ చేశారు.కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామపంచాయతీకి చెందిన జాడి సాంబలక్ష్మి w/o సోమయ్య మాకు మొదటి విడత లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనదని మా దగ్గర నుండి పంచాయతీ సెక్రటరీ మరియు ఏఈ గారు వచ్చి ఫోటోలు మరియు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ఇంటి స్థలం కూడా చూసుకొని వెళ్లారని



అందరితో సమానంగా ఇల్లు వస్తుందని సెక్రటరీ గారు చెప్పారని మళ్లీ సెక్రటరీ గారిని అడగగా ఇందిరమ్మ కమిటీ వాళ్లు తీసేసారని చెప్పారు. గత సంవత్సరం తుఫాన్ సమయంలో మా పెంకుటిలో నుండి వరద సుమారు నాలుగు అడుగుల ఎత్తు నుండి వరద పోవడం వల్ల ఇల్లు గోడలు మరియు ఇల్లు కుంగిపోయినదని తాసిల్దార్ , ఎంపీడీవో గార్లు వచ్చి మీకు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పారు. ఇందిరమ్మ కమిటీ వారు మా పేరును మంజూరైన ఇల్లును తొలగించారని విచారణ చేయించి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం పిడి హౌసింగ్ అధికారికి ఎండార్స్ చేశారు .ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పరిసర ప్రాంతంలో తనిఖీలు నిర్వహించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు



**సిద్దిపేట నేటి కేసరి 23**

సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, సిద్దిపేట పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో పాఠశాలల పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల దూరంలో ఉన్న టీ స్టాల్స్ పాన్ షాప్స్ కిరాణా షాప్ తదితర వాటిలలో తనిఖీలు నిర్వహించారు ఎలాంటి ధూమపానానికి టొబాకో సంబంధించిన సిగరెట్, బీడీ,ఎవరు కూడా అమ్మవద్ద సూచించారు ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ధూమపానానికి సంబంధించిన సిగరెట్ బీడీలు అమ్మినచో వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ నేతలు డబుల్ బెడ్ రూమ్ ల ఆశ చూపి దగా చేశారు

**-మేము ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదోడి ఇంట్లో సంతోషాన్ని నింపాం**
**-అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తాం**
**-కేసీఆర్ కుటుంబం ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు**
**-బుస్సాపూర్ గ్రామంలో సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకంతోపాటు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ.**



**సిద్దిపేట నేటి కేసరి 23**

బిఆర్ఎస్ నేతలు గత పది ఏండ్ల లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆశ చూపి వారిని దగా చేశారని, తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని మొదలుపెట్టి పేదల కళ్ళల్లో ఆనందాన్ని నింపామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం బుసాపూర్ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కేదారి సదాశివారెడ్డి తదితరులతో కలిసి ఆయన ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా పట్టాలను అందుకున్న పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చెక్క తో ఏర్పాటు చేసిన నమూనా ఇందిరమ్మ ఇల్లును లబ్ధిదారులకు చూపిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులఅనుమానాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఒరగబెట్టిందేమీ లేదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లోనే మాట ఇచ్చిన విధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఏకకాలంలో చేశారని, కెసిఆర్ గతంలో రుణమాఫీ చేస్తానని చెప్పి ప్రజలను ముప్పు తిప్పలు పెట్టాడని అన్నారు.అల్లుడు వస్తే ఎక్కడ పడుకోవాలి, చుట్టాలు వస్తే ఎక్కడ ఉండాలి వారందరికీ సదుపాయంగా ఉండేందుకు డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇస్తానని చెప్పిన కేసీఆర్,ఎక్కడా కూడా వాటిని నిర్మించలేదని, ఎక్కడో చోట వాటిన నిర్మిస్తే వాటిని కూడా స్థానిక లీడర్లు డబ్బులకు అమ్ముకున్నారని ఆరోపించారు.రేవంత్ ప్రభుత్వం పై బురద జల్లడమే లక్ష్యంగా పెట్టుకున్న బిఆర్ఎస్ నేతలు ఏదో ఒక వంకతో ప్రజలను రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని, వారు అలాంటి పనులు ఎన్ని చేసినా ప్రజల్లో ప్రజా ప్రభుత్వానికి ఉన్న మంచి పేరును తొలగించలేరు అన్నారు. గ్రామంలో పట్టాలు పొందిన 52 మంది వెంటనే ఇండ్ల పనులు ప్రారంభించుకోవాలని, ఏవైనా సలహాలు సూచనలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సదశివారెడ్డి రూరల్ మండలం నాయకులు అంజిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ ఎర్రబోల్ రాజారెడ్డి రూరల్ మండలం యూత్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి,చెంది శ్రీనివాస్మ యుదిరాజ్, ఉప్పెరెట్ల సంతోష,సాయి ప్రతాప్,వంశీ,అజమాత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ...

**-శ్యామ్ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది..బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**

**నర్సంపేట, నేటి కేసరి, జూన్ 24:**



ఈరోజు భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ (జనసంఘ్) వ్యవస్థాపకులు గారి వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం బూత్ 171,172,178,168,148,151, 179 బూతులలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారని , నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ , కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదని, వారి స్ఫూర్తి తోనే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు ఆర్టికల్ 370, 35 -ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు,దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు వారి చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మకం, ఈ కార్యక్రమంలో... సీనియర్ నాయకులు మల్యాల వినయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, బీజేవైఎం జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, కొంకీస విగ్నేష్ గౌడ్,చిలువేరు అన్వేష్ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, కందగట్ల నాగరాజు, పోనుగోడు రవీంద్ర చారి, తౌటమ్ నిశాంత్, ముత్యాల శ్రీనివాస్, మాస్ శివ, చేను నరేష్, తప్పెట్ల సతీష్, శ్రీకాంత్ మరియు కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**నేటి కేసరి పాల్వంచ జూన్ 23**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో ని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# గిరిజన ప్రాంతాలలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంది

**– అడిషనల్ ఎస్పీ నరేందర్**



**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు, మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే రవాణా శాఖ అధికారుల సహకారంతో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో గుండాల మండలంలోని 100 మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగినది. వారికి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి.నరేందర్ చేతుల మీదుగా లైసెన్స్ కాపీలను సోమవారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి. నరేందర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి క్రీడా పోటీలు నిర్వహించడం, మెడికల్ క్యాంపు లు నిర్వహించడం, ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. కొంతమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు.కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తనిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని యువతను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రవాణా శాఖ అధికారుల సహకారంతో డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించిడంలో కృషిచేసిన గుండాల సీఐ రవీందర్, కానిస్టేబుల్ శంకర్ ను ప్రత్యేకంగా అభినందించినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.యస్.పి. యన్.చంద్రభాను, గుండాల సీఐ లోడిగ రవీందర్, గుండాల యస్.ఐ రవూఫ్ మరియు గుండాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. .

# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**–బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం: జగిత్యాల జిల్లా ఎస్పీ**



**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి జూన్ 23:**

అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య ఉద్దేశమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 21 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వాహన పూజ నిర్వహించిన మున్సిపాలిటీ కమిషనర్



**సిద్దిపేట నేటి కేసరి 23**

సిద్దిపేట మున్సిపల్ 15 వ ఫైనాన్స్ నిధుల నుండి కొనుగోలు చేసిన నాలుగు ట్రాక్టర్లకు సిద్దిపేట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వాహన పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు ,కమిషనర్ ఆశ్రిత్ కుమార్,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు పాల్గొనిప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ట్రాక్టర్లలో ఒకటి ప్లాంటేషన్కు,రెండవది వాటర్ ట్యాంకర్ కు, మిగతా రెండు శానిటేషన్కు వినియోగిస్తామన్నారు.ప్రజా అవసరాల నిమిత్తం మరిన్ని నూతన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున్, సతీష్ మరియు మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల అసిస్టెంట్ కేర్ టేకర్స్ వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**-బీఎస్పీ డిమాండ్**

**సిద్దిపేట నేటి కేసరి 23**



బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ అధ్యక్షతన సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పుల్లూరు ఉమేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న అసిస్టెంట్ కేర్ టేకర్స్ ను గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని గురుకుల కార్యదర్శిగా రాగానే వారిని వీధుల నుండి తొలగించడం మూర?పు చర్యగా బీఎస్పీ భావిస్తుంది. తక్షణమే విధుల నుండి తొలగించిన కేర్ టేకర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు లేదంటే దీనిపైన బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని వారు తెలిపారు. అలుగు వర్షిని గురుకులాల కార్యదర్శిగా వచ్చిన తర్వాత విద్యార్థులతోటి టాయిలెట్లు కడిగించడం మరియు వంట పనులు చేపించడం వారిని అన్ని రకాలుగా వాడుకుంటూ ఇబ్బందులు గురిచేస్తున్న అలుగు వర్షిని గురుకుల కార్యదర్శి సెక్రటరీగా తొలగించాలని కూడా ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేష్ ముదిరాజ్ సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జి పంగబాబు రూరల్ మండల అధ్యక్షుడు కర్రే హరికిరణ్ నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు: జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్

### అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో మొక్కలు నాటే కార్యక్రమం



**నేటి కేసరి జగిత్యాల ( వీర్ల కిషన్ రావు ) జూన్ 23:** ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ,జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ... మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత/విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా నాంది పలికినట్లైంది అన్నారు.

జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా చేపడతామన స్పష్టం చేశారు. యువతలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ సిబ్బంది తో కలిసి జాగ్రత్త మాదక ద్రవ్యాలు మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు



నో చెప్పండి అనే పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన " ఐ ఆమ్ ఆంటీ డ్రగ్ సోల్జర్స్ " అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ,ఎస్పీ అధికారులు సిబ్బంది ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పి రఘు చందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,కరుణాకర్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూలుల యాజమాన్యాల ఆగడాలు

## తల్లిదండ్రులు గుండెల్లో రైళ్లు

**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ జూన్ 23**

వేసవి సెలవులు ముగిసిన వెంటనే పాఠశాలల తలుపులు తెరిచాయి. కానీ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడూ తల్లిదండ్రుల గుండెల్లో ఆందోళనల రైలు పరుగెడుతున్నాయి.

తమ పిల్లలు మంచి చదువు పొందాలని ఆశతో అప్పు సప్పు చేసి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, అవసరమైన పుస్తకాలతో పాటు స్కూల్ యాజమాన్యం సూచించిన స్టడీ మెటీరియల్ అని స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా ముద్రించిన పుస్తకాలు కొంటున్నారు. వీటిపై యాజమాన్యం తాము నచ్చిన రేట్లు వేస్తూ తల్లిదండ్రుల జేబులకు చిమ్ముతూళ్లేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు వదిలేసి ప్రైవేట్ స్కూల్ లో చేరుస్తే, ఫీజులు వసూలు చేయడమే తప్ప తగిన సదుపాయాలు కల్పించడంలో స్కూళ్లు యాజమాన్యాలు విఫలమవుతున్నాయి. ప్లే గ్రౌండ్, మంచినీరు, మూత్రశాలలు, వంటి ప్రాథమిక వసతులే లేవు. తరగతి గదుల్లో విద్యార్థుల సంఖ్య మించిపోయినా, అదనపు ఉపాధ్యాయులు నియమించకుండా, పాత బల్లలకే కొత్త విద్యార్థులను కూర్చోబెడుతున్నారు.స్కూల్లో అనుకోని సంఘటనలతో అగ్ని ప్రమాదం ఏర్పడితే తగిన చర్యలు తీసుకోవడానికి గాని స్కూలు చుట్టూ దానికి సంబంధించిన ఎలాంటి రక్షణ చర్యలు తీసుకునే విధమైన వసతులు లేకుండా ఉన్న ప్రాంతాల్లో స్కూళ్లను నడపడం ఒకేంత విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళన రేకిస్తూ ఉంటుంది. ఎంత ప్రామాణ్యత కలిగిన స్కూల్లలో ఉన్న సెలబ్రిటీలు లీడర్లు కొడుకులు అగ్ని ప్రమాదాలకు గురవడం మనం చూసాం అయినప్పటికీ ఎవరు ప్రశ్నించకపోవడంతో వీటిపై



ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ప్రమాదం జరిగిన తర్వాత తీసుకునే చర్యల కన్నా ప్రమాదం జరగకుండా తీసుకునే చర్యలే ముఖ్యమని స్కూల్ యాజమాన్యాలు గ్రహించాలి. ఈ పరిస్థితికి కారణం విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం. ఎంఈఓ స్థాయి నుండి పై అధికారుల వరకు పాఠశాలలపై సరైన నిఘా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. తల్లిదండ్రులు చూస్తూ ఉండలేక, అధికారులను, ప్రజాప్రతినిధులను స్పందించాలని వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చురుగ్గా స్పందించి, ప్రైవేట్ స్కూళ్ల దుర్మార్గాలపై చర్యలు తీసుకుంటే, బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ లు కోరుతున్నారు.

# నేషనల్ పంచాయతీ అవార్డుల కొరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు పోటీలో పాల్గొనాలి



## జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట నేటి కేసరి 23**

నేషనల్ పంచాయతీ అవార్డు కొరకు గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తు చేసుకోవడం పై జిల్లా మరియు మండల స్థాయి అధికారులకు సోమవారం సమీకృతం జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలసి జిల్లా కలెక్టర్ శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవార్డులు, ప్రశంసలు సమర్థవంతంగా పని చేయడానికి ఎంతో ప్రోత్సాహం అందిస్తాయన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పావర్టీ ఫ్రీ అండ్ లైవ్ లీ హుడ్స్ పంచాయితీ,హెల్తీ పంచాయత్, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్, వాటర్ సఫిసియంట్ పంచాయత్, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయత్,సెల్ఫ్ సఫిసియంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ పంచాయత్, సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్, పంచాయత్ విత్ గుడ్ గవర్నెన్స్ మరియు ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ ఈ 9 థీమ్ లను ప్రామాణికంగా తీసుకున్నారు. జిల్లాలో ప్రతి గ్రామం ఏదో ఒక థీమ్ లో అప్లై చేయాలి. ప్రతి మండల్ అన్ని థీమ్స్ లలో అప్లై చేయాలి. థీమ్స్ వైస్ డేటా లిస్టు పెట్టుకొని నింపాలి వీటి ప్రతి హార్డ్ కాపీపై పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో, ఎంపీవో అందరి సహకారం ఉండాలి.

జిల్లా అధికారులు ఆయా డేటా ను విషయాలను అందించాలని డేటాను అత్యంత నిబద్ధతతో పారదర్శకంగా ప్రశ్నలకు సమాధానము ఇవ్వాలని సూచించారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమం లో మొక్కలు పెట్టే కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈత, మునగ మొక్కలు ముఖ్యముగా నాటాలని తెలిపారు. కొత్తగా వేసిన సీసీ రోడ్ వేసిన ఇరువైపుల ప్లాంటేషన్ చెయ్యాలి. ఇందిరమ్మ ఇళ్లులలో పేమెంట్ లో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించాలని లబ్ధిదారులకు నమ్మకం కల్పించి వారు ఇల్లుకట్టుకునేలా ప్రోత్సాహం అందించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు, మండల మరియు జిల్లా అధికారులు సమన్వయం తో పనిచేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా చికెన్ గున్యా లాంటి వ్యాధులు రాకుండా చూసుకునేలా డ్రై డే యాక్టివిటీస్ వర్షపు నీటి నిలవకుండా చూసుకోవాలని ఎక్కడైనా ఎలాంటి కేస్ వస్తె ఫీవర్ సర్వే నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ మరియు స్ప్రే చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, ఎంపీడీవోలు. ఎంపిఓలు, ఎంఈఓలు,ఏపీఎంలు పాల్గొన్నారు.

# పల్లెపల్లెకు ఆర్టీసీ ప్రయాణ సేవలను విస్తరిస్తాం





## పాల్వంచ-ఉల్వనూరు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే.

**నేటి కేసరి పాల్వంచ జూన్ 23**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండి పాల్వంచ ఉలవనూరు ఆర్టీసీ బస్సు సర్వీసును సోమవారం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల రోడ్ల సమస్యను పరిష్కరించాం అని తెలియజేశారు. ప్రజారవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలి అని అన్నారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు. ఆర్టీసీ బస్సు ప్రారంభించి టికెట్ కొని అధికారులు, నాయకులతో కలిసి బస్సులో ప్రయాణించినారు. మారుమూల ప్రాంతమైన ఉలవనూరు గ్రామానికి బస్ సర్వీస్ సౌకర్యాన్ని కల్పించినందుకు ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రజానీకం.

# జడ్జి రమాదేవి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట నేటి కేసరి 23**



సోమవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా కోర్టులోని జిల్లా జడ్జి రమాదేవి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కే. హైమావతి జిల్లా కలెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తరుణంలో సోమవారం జిల్లా కోర్ట్ భవనంలోని జిల్లా జెడ్జి ఛాంబర్ లో జిల్లా జెడ్జి రమాదేవి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్బంగా ఇరువురు జిల్లాకు సంభందించిన పలు విషయాలపై కాసేపు చర్చించారు.

# మంత్రి కొండ సురేఖ %ంఽ%మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నీ మర్యాదపూర్వకంగా కలిసిన పూజల హరికృష్ణ

**సిద్దిపేట నేటి కేసరి 23**



తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని సచివాలయంలో సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధి నిధుల మంజూరు కోసం సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రులు ఇట్టి కార్యక్రమం లో మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు. మరియు దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ రాష్ట్ర పీసీసీ కార్యదర్శి సీనియర్ నాయకులు దేవులపల్లి యాదగిరి, నంగునూర్ మండల అధ్యక్షులు తప్పుట శంకర్,కౌన్సిలర్ సాకి ఆనంద్,అలకుంట మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ అవార్డ్స్ - మానక్' పోస్టర్ ఆవిష్కరణ : జగిత్యాల జిల్లా కలెక్టర్



**నేటి కేసరి జగిత్యాల జూన్ 23:**

పాఠశాల స్థాయి విద్యార్థుల మేధస్సు పదును పెట్టడానికి, వారిలోని వినూత్న ఆలోచనలు బహిర్గతం చేసి నూతన ఆవిష్కరణలు కనిపెట్టడానికి, సమాజంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడానికి ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ ఒక వేదికగా పనిచేస్తోంది,జిల్లా లోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులనుండి ఇన్స్పైర్ అవార్డుల కొరకు నామినేషన్ల స్వీకరణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ,జిల్లా విద్యాధికారి కె రాము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు,ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. 6వతరగతి నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనాలన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయుల సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయాడానికి విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్ , జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 2వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

## మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.

## డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్.



**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి జూన్ 23:**

జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం రోజున దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో 2 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వర్ మాట్లాడుతూ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7,8 న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భూమేశ్వర్ పిలుపునిచ్చారు. అనంతరం సభకు 2వ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోనుగురు హన్మంత్,ఆరెల్లి జీవన్, దువాస లక్ష్మీనారాయణ, , మోతే గంగ భవాని, బుధవ్వ,జువ్వ అనురాధ,కొండా రాజయ్య, ప్రభాకర్, గంగానార్సయ్య, ప్రవీణ్, లావణ్య, లక్ష్మి. స్వప్న, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తిమీర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే లాభాలు

కొత్తిమీరను మనం రోజూ చేసే వంటల్లో వేస్తుంటాం. కూరల్లో ఎక్కువగా కొత్తిమీరను చివర్లో అలంకరణ కోసం వేస్తారు. కానీ ఆరోగ్య ప్రయోజనాలను అందించడంలో కొత్తిమీరను మించింది లేదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. కొత్తిమీర మనకు అనేక లాభాలను అందిస్తుంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కొత్తిమీరలో ఉంటాయి. కొత్తిమీరను రోజూ ఉదయం పరగడుపునే జ్యూస్‌లా తయారు చేసి తాగాలని, దీంతో ఎంతో మేలు కలుగుతుందని చెబుతున్నారు. కొత్తిమీరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు సి, ఎ, ఇలతోపాటు పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.

కొలెస్ట్రాల్‌కు చెక్..కొత్తిమీర ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. కొత్తిమీరలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి పలు రకాల బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను తాగితే సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే సేవిస్తుంటే శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కొత్తిమీరలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ ఉన్నవారికి కొత్తిమీర జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది.

డయాబెటిస్ ఉంటే..కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ శక్తిని మెరుగు పరుస్తాయి. అజీర్తిని తగ్గిస్తాయి. గ్యాస్, కడుపు ఉబ్బరం, పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గిపోతాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. అలాగే మలబద్దకం నుంచి కూడా బయట పడవచ్చు. షుగర్ ఉన్నవారికి కూడా ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తాగితే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవడంతోపాటు శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ సమస్య ఉన్నవారు రోజూ కొత్తిమీర జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

చర్మ కాంతికి..కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కణాలు డ్యామేజ్ అవకుండా సురక్షితంగా ఉంటాయి. దీని వల్ల చర్మ కాంతి పెరుగుతుంది. సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. కొత్తిమీర ఆకుల్లో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. చర్మంపై ఉండే వాపులను పోయేలా చేస్తాయి. దీంతో మొటిమలు, దద్దుర్లు, ఇతర చర్మ సమస్యలు తగ్గుతాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా కొత్తిమీర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక ఈ జ్యూస్‌ను సేవించడం మరిచిపోకండి.

# పచ్చి బఠానీలను లైట్ తీసుకోకండి.. వీటితో కలిగే లాభాలు



పచ్చి బఠానీలను చాలా మంది పలు రకాల వంటకాల్లో వేస్తుంటారు. ఎక్కువగా మసాలా వంటకాల్లో వీటిని ఉపయోగిస్తారు. అయితే వీటిని చాలా మంది చాలా తేలిగ్గా తీసుకుంటారు. కానీ పోషకాహార నిపుణులు మాత్రం దీన్ని సూపర్ ఫుడ్ అని చెబుతున్నారు. ఎందుకంటే పచ్చి బఠానీల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి కాబట్టి. పచ్చి బఠానీలను తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అంటున్నారు. వీటిల్లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. అలాగే విటమిన్ కె ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయం చేస్తుంది. ఈ విటమిన్ పచ్చి బఠానీల ద్వారా మనకు కావల్సినంత లభిస్తుంది.

కంటి ఆరోగ్యానికి..పచ్చి బఠానీల్లో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది. వీటిల్లో అధికంగా ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పచ్చి బఠానీల్లో అనేక రకాల బి విటమిన్లు కూడా ఉంటాయి. ప్రధానంగా థయామిన్, నియాసిన్, ఫోలేట్ వంటి విటమిన్లు ఉంటాయి. ఇవి మన శరీర మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. పచ్చి బఠానీల్లో మాంగనీస్, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, పొటాషియం వంటి మినరల్స్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవన్నీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి.

నాన్ వెజ్ తినలేకపోతే..నాన్ వెజ్ తినలేని వారికి పచ్చి బఠానీలు మంచి ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీటిల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి శాకాహారులకు కావల్సిన ప్రోటీన్లను అందిస్తాయి. ఒక కప్పు పచ్చి బఠానీలను ఉడకబెట్టి తింటే సుమారుగా 9 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఇది చికెన్, మటన్ ద్వారా లభించే ప్రోటీన్లకు సమానం. కనుక నాన్ వెజ్ తినని వారు పచ్చి బఠానీలను తింటే ప్రోటీన్లను పొంది తద్వారా శక్తివంతంగా మారవచ్చు. పచ్చి బఠానీల్లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఒక కప్పు ఉడకబెట్టిన పచ్చి బఠానీలను తింటే సుమారుగా 8 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

గుండె ఆరోగ్యానికి..పచ్చి బఠానీల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. కనుక వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా వీటిలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు పచ్చి బఠానీలను తింటే మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్ ఎల్లప్పుడూ అదుపులో ఉంటాయి. పచ్చి బఠానీలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. పచ్చి బఠానీల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా పచ్చి బఠానీలతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రోజూ ఉలవలను తినడం మరిచిపోకండి.. వీటితో కలిగే లాభాలు తెలిస్తే వెంటనే తింటారు..!



మన పూర్వీకులు తినే ఆహారం అప్పట్లో చాలా భిన్నంగా ఉండేది. వారు బలవర్ధకమైన ఆహారం తినేవారు. అందుకనే 60 లేదా 70 ఏళ్లు వచ్చే వరకు కూడా చురుగ్గా పనిచేసేవారు. వారి ఆయుర్దాయం కూడా ఎక్కువగానే ఉండేది. అలా వారు తిన్న ఆహారాల్లో ఉలవలు కూడా ఒకటి. ఉలవలు అంటే గుర్రాలకు పెట్టే ఆహారంగా భావిస్తారు. కానీ ఉలవలను మనం కూడా తినవచ్చు. మన బామ్మలు ఉలవలతో చారు తయారు చేసి తాగేవారు. ఉలవలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఉలవల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉలవలు చాలా బలవర్ధకమైన ఆహారమని వారు అంటున్నారు.

బరువు తగ్గేందుకు..ఉలవల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఉలవల్లో వాటి బరువులో సుమారుగా 24 శాతం మేర ప్రోటీన్లు ఉంటాయి. కనుక ఇవి చాలా బలాన్ని ఇస్తాయి. నాన్ వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం ఉలవలను ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఉలవల్లో ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఉలవలను తినడం వల్ల ప్రోటీన్లు, ఫైబర్ రెండింటినీ పొందవచ్చు. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం తక్కువగా తింటారు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. పేగుల్లో మలం సరిగ్గా కదులుతుంది. దీంతో విరేచనం సాఫీగా అవుతుంది.

కిడ్నీల ఆరోగ్యానికి..ఉలవల్లో డైయురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని రోజూ తింటే శరీరంలో అధికంగా ఉండే నీరు మూత్రం ద్వారా బయటకు పోతుంది. బరువు తగ్గుతారు. శరీరంలోని టాక్సిన్లు, ఇతర వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. దీంతో కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం ధారాళంగా వస్తుంది. మూత్రాశయ సమస్యలు, ఇన్‌ఫెక్షన్ తగ్గుతాయి. ఉలవల్లో ఉండే పలు రకాల సమ్మేళనాల వల్ల కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. కిడ్నీ స్టోన్లు ఉన్నా కూడా అవి కరిగిపోయేలా చేస్తాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

డయాబెటిస్ సమస్యకు..ఉలవల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారు నిరభ్యంతరంగా ఉలవలను తినవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి శరీరంలో వేడిని పుట్టిస్తాయి. మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఉలవల్లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీని కారణంగా కణాలకు జరిగే నష్టాన్ని నివారించవచ్చు. గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా ఉలవలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజుకు మన శరీరానికి అసలు ఐరన్ ఎంత అవసరం..? ఐరన్ ఉన్న ఆహారాలు ఏమిటి..?

మన శరీరానికి రక్తం ఇంధనం లాంటిదన్న విషయం అందరికీ తెలిసిందే. అందులోనే కణాలకు కావల్సిన శక్తి ఉంటుంది. అవయవాల పోషణకు సంబంధించిన పోషకాలు కూడా ఉంటాయి. రక్తాన్ని పరీక్షించే మనకు ఉన్న వ్యాధులను వైద్యులు నిర్ధారిస్తారు. అందువల్ల రక్తం చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే ప్రస్తుతం చాలా మందిలో రక్తహీనత సమస్య వస్తోంది. దీన్నే అనీమియా అని కూడా అంటారు. శరీరంలో ముఖ్యంగా ఐరన్ లోపించడం వల్లే రక్తహీనత వస్తుంది. దీంతో తీవ్రమైన నీరసం, అలసట కలుగుతాయి. కనుక ఐరన్ ఉన్న ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి (ఐసీఎంఆర్) చెబుతున్న ప్రకారం వ్యక్తిని బట్టి రోజుకు తీసుకోవాల్సిన ఐరన్ పరిమాణం మారుతుంది.

ఎవరెవరికి ఎంత..?19 ఏళ్లకు పైబడిన పురుషులకి రోజుకు 8 మిల్లీగ్రాముల మేర ఐరన్ అవసరం అవుతుంది. అదే మహిళలకు అయితే 19 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారికి రోజుకు 18 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం. అంటే పురుషుల కన్నా స్త్రీలకే ఎక్కువ ఐరన్ అవసరం అవుతుందన్నమాట. అలాగే 51 ఏళ్లు పైబడిన వారికి రోజుకు 8 మిల్లీగ్రాముల మేర ఐరన్ చాలు. గర్భంతో ఉన్న మహిళలకు రోజుకు 27 మిల్లీగ్రాముల మేర ఐరన్ కావాలి. బాలింతలకు రోజుకు 10 మిల్లీగ్రాముల వరకు ఐరన్ అవసరం అవుతుంది. 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న బాలురకు రోజుకు 11 మిల్లీగ్రాములు, బాలికలకు రోజుకు 15 మిల్లీగ్రాముల మేర ఐరన్ కావల్సి ఉంటుంది. చిన్నారులకు రోజుకు 7 మిల్లీగ్రాముల మేర ఐరన్ అవసరం అవుతుంది.


మాంసాహారు అయితే..ఐరన్ ఉన్న ఆహారాలను అధికంగా తీసుకోవడం వల్ల ఈ పోషక లోపం లేకుండా జాగ్రత్త పడవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్త హీనత తగ్గుతుంది. ఐరన్ మనకు ఎక్కువగా మటన్, చికెన్, చేపలు, కోడిగుడ్ల ద్వారా లభిస్తుంది. మాంసాహారం తినే వారు అయితే వీటిని తరచూ తింటుంటే కావల్సినంత ఐరన్‌ను పొందవచ్చు. ఇక పప్పు దినుసుల్లోనూ ఐరన్ అధికంగా లభిస్తుంది. ముఖ్యంగా నల్ల శనగల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే రాజ్మా, బ్లాక్ బీన్స్, సోయా బీన్స్‌లోనూ మనం ఐరన్‌ను పొందవచ్చు. ఆకుకూరల్లో పాలకూర చాలా ముఖ్యమైందిగా చెప్పబడుతుంది. దీని ద్వారా మనకు కావల్సినంత ఐరన్‌ను పొందవచ్చు. అలాగే మెంతి ఆకులు, మునగాకులు, తోటకూర, కొత్తిమీరలలోనూ ఐరన్ అధికంగానే ఉంటుంది.

వీటిని కూడా తినవచ్చు..గుమ్మడికాయ విత్తనాల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. రోజూ గుప్పెడు విత్తనాలను కాస్త వేయించి తింటే మంచిది. అలాగే నువ్వులను కూడా తినవచ్చు. బాదంపప్పు, జీడిపప్పు, పిస్తాను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా ఐరన్‌ను పొందవచ్చు. అవిసె గింజల ద్వారా కూడా మనకు ప్రయోజనం కలుగుతుంది. ఐరన్ కోసం క్వినోవా, ఓట్స్, రాగులు, జొన్నలు, సజ్జలు, బ్రౌన్ రైస్ వంటివి తినవచ్చు. ఇవన్నీ రక్తం తయారయ్యేలా చేస్తాయి. రక్తహీనతను తగ్గిస్తాయి. అలాగే కిస్మిస్‌లు, డ్రై యాప్రికాట్స్, ఖర్జూరాలు, ప్రూన్స్ అనే పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. బీట్‌రూట్, బ్రోకలీ, పొట్టుతో ఉన్న ఆలుగడ్డలు, పుట్టగొడుగులను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. బెల్లం, పనీర్, డార్క్ చాకొలెట్ వంటి ఆహారాలను కూడా తినవచ్చు. అయితే ఐరన్ ఉన్న ఆహారాలను టీ, కాఫీలతో తీసుకోకూడదు. లేదంటే శరీరం ఐరన్‌ను గ్రహించలేదు. ఐరన్ ను అధికంగా శోషించుకోవాలంటే విటమిన్ సి ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ లోపం నుంచి బయట పడవచ్చు. రక్తహీనత కూడా తగ్గిపోతుంది.



# కాజల్ ఫ్యామిలీ వెకేషన్.. ఏకంగా బికినీలో దర్శనమిచ్చిందిగా..!





కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ పెళ్లైన తర్వాత సినిమాలు తగ్గించింది. పూర్తిగా తన సమయాన్ని ఫ్యామిలీకి కేటాయిస్తుంది. ఏదో అడపాదడపా మాత్రమే సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు, గౌరవం దక్కించుకుంది కాజల్. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక మొదలుకుని అన్ని విధాలుగా హుందాగా వ్యవహరించడం, ఒక వివాహితగా బాధ్యతాయుతంగా ఉండడం చూడముచ్చటగా అనిపిస్తుంది. తల్లి అయినప్పటి నుండి అయితే కొడుకు ఆలనాపాలనా చూసుకుంటూ సరదాగా గడుపుతుంది. ఎక్కడికి వెళ్లిన కొడుకుని తీసుకొనే వెళుతుంది.తాజాగా కాజల్ అగర్వాల్ మాల్దీవ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది. కుమారుడు, కొడుకుతో పాటు తన చెల్లి నిషా అగర్వాల్‌తో ఫుల్ చిల్ అవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఈ సారి బికినీ వేసి కుర్రాళ్ల మతులు పోగొట్టింది. వైట్ కలర్ బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తున్న కాజల్‌ని చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ చెల్లి నిషా అగర్వాల్ కూడా హీరోయిన్ అన్న విషయం తెలిసిందే. ఇద్దరు బికినీలో కనిపిస్తూ తెగ ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వారి పిక్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. మొత్తానికి కాజల్ అగర్వాల్ తన మదర్ డ్యూటీని నిర్వర్తిస్తూనే ఎప్పటికప్పుడు కొడుకుతో ఉన్న ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా మరింతగా ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. కాజల్ నటించిన కన్నప్ప సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమాలో గెస్ట్ పాత్రలో మాత్రమే కనిపిస్తుంది. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో అక్కగా, అమ్మగా కాజల్ నటిస్తే కచ్చితంగా మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. మరి కాజల్ అలా నటించేందుకు సిద్ధమేనా , లేకుంటే హీరోయిన్‌గానే మరికొన్నాళ్లు కొనసాగిస్తుందా చూడాలి. 2020లో పెళ్లి చేసుకున్న కాజల్ 2022 ఏప్రిల్ 19న కుమారుడు నీల్ కిచ్లూకి జన్మనిచ్చింది. ఇక అప్పటి నుండి కాజల్ అగర్వాల్ సినిమాలకి కాస్త దూరంగానే ఉంటుంది.




# మహేష్ బాబు మనసు దోచిన అమీర్ ఖాన్ చిత్రం.. నవ్విస్తూనే ఏడిపిస్తుందంటూ ప్రశంసలు

బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ నటుడిగానే కాకుండా నిర్మాతగా మారి రూపొందించిన చిత్రం సితారే జమీన్ పర్. 2007 సంవత్సరంలో రిలీజై మంచి విజయం సాధించిన తారే జమీన్ పర్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా దేశ్ ముఖ్ కీలక పాత్రల్లో నటించింది. ఈ సినిమాకు అపర్ణ పురోహిత్ సహ నిర్మాతగా వ్యవహరించారు.హాలీవుడ్‌లో 2018వ సంవత్సరంలో విడుదలైన స్పానిష్ మూవీ ఛాంపియన్స్ సినిమా ఆధారంగా సితారే జమీన్ పర్ మూవీని రూపొందించారు. చిత్రానికి మ్యూజిక్ శంకర్ అందించారు. సుమారుగా 90 కోట్ల రూపాయలతో చిత్రాన్ని రూపొందించారు.సితారే జమీన్ పర్ సినిమాను సొంతంగా రిలీజ్ చేశారు అమీర్ ఖాన్ . ఇండియాలో 3500 స్క్రీన్లు, ప్రపంచవ్యాప్తంగా 4200 స్క్రీన్లలో రిలీజ్ చేశారు. భారీ లక్ష్యంతో బాక్సాఫీస్ జర్నీని మొదలు పెట్టిన ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే.. కనీసం ఈ చిత్రం 100 కోట్ల రూపాయలు నెట్ వసూళ్లు బాక్సాఫీస్ వద్ద సాధించాల్సి ఉంటుంది. అయితే ఈ మూవీ కలెక్షన్లు భీభత్సంగా లేకపోయినా క్రమంగా ఊపందుకుంటున్న వైనం చూసి అమీర్ ఖాన్ హమ్మయ్య అనుకుంటున్నాడు. బాలీవుడ్ వర్గాల ట్రేడ్ రిపోర్ట్ ప్రకారం మొదటి మూడు రోజులకు గాను ఈ సినిమా 60 కోట్ల దాకా వసూలు చేసినట్టు తెలుస్తుంది. ఈ మూవీకి ఆదివారం బాగానే కలెక్షన్స్ వచ్చాయి..అయితే ఈ మూవీకి మహేష్ బాబు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియాలో కామెంట్ చేయడం పాజిటివిటీని పెంచింది. 'సితారే జమీన్ పర్' ఒక అద్భుతమైన సినిమా అని వర్ణించారు. అమీర్ ఖాన్ గత చిత్రాల మాదిరిగానే ఇది కూడా ఒక క్లాసిక్ చిత్రంగా ఉంది.. ఈ సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు. ఇది మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, క్లాప్స్ కొట్టేలా చేస్తుంది అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఆయన మాటలు సినిమాపై కొంత ఆసక్తిని కలిగించాయి. ఇక ఈ మూవీ ఎనిమిది వారాల తర్వాత యూట్యూబ్ పే పర్ వ్యూ మోడల్ లో రావొచ్చని రిలీజ్ కు ముందే జోరుగా ప్రచారం జరిగింది. ఓటిటి సంస్థలు వంద కోట్లకు పైగా ఆఫర్ ఇచ్చినా అమీర్ నో చెప్పాడు.



# నాగార్జునని స్ఫూర్తిగా తీసుకున్న చిరంజీవి..

తెలుగు సినీ పరిశ్రమలో మెగాస్టార్ చిరంజీవికి ఉన్న గుర్తింపు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైన స్టైల్‌లో డ్యాన్స్, ఫైట్స్, నటనతో ఎంతో మంది ప్రేక్షకాదరణ దక్కించుకున్నారు చిరు. ఇప్పటికీ ఆయన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ఇక కుర్ర హీరోలతో పోటీ పడుతూ సినిమాలు చేస్తున్నారు. దర్శకుడు వశిష్ఠతో 'విశ్వంభర' అనే భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేయగా, ఈ మూవీ విడుదలకి సిద్ధంగా ఉంది. మరోవైపు దర్శకుడు అనిల్ రావిపూడితో మరో మాస్ అండ్ ఎంటర్టైనింగ్ సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రం మెగా ఫ్యాన్స్ ఆనందాన్ని రెట్టింపు చేయనుందని అంటున్నారు.

అయితే ఈ మధ్య చాలా మంది హీరోలు ఓటీటీ రంగంలోను సందడి చేస్తున్నారు. నటులుగానో లేదంటే హోస్ట్‌గాను అలరిస్తున్నారు. నాగార్జున, వెంకటేష్, బాలకృష్ణ వంటి సీనియర్ హీరోలు ఇప్పటికే ఓటీటీ రంగంలోకి అడుగుపెట్టగా చిరంజీవి ఎంట్రీ ఎప్పుడా అని ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. ఎట్టకేలకి దీనిపై క్లారిటీ ఇచ్చారు చిరు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన కుబేర చిత్రంగ్రాండ్ సక్సెస్ మీట్‌కి చీఫ్ గెస్ట్‌గా వచ్చిన ఆయన తన స్పీచ్‌తో ప్రేక్షకుల్ని ఉత్సాహపరిచారు. తన స్నేహితుడు నాగార్జునపై ప్రశంసల వర్షం కురిపించి, ఎన్నో విషయాల్లో నాగార్జున తనకు స్ఫూర్తి అని చెప్పకొచ్చారు. తన ఆరోగ్యం, నడవడిక, ఆలోచనలు, స్థితప్రజ్ఞత.. ఇలా ఎన్నో విషయాలు నాగ్‌లో నాకు నచ్చుతాయి.నేను కూడా భవిష్యత్తులో ఏమైనా అవసరం వచ్చి ఓటీటీలో సినిమాలు చేయాల్సి వస్తే దానికి రెడీ. ఇప్పటి నుండే ఆ విషయంలో మానసికంగా సిద్ధంగా ఉంటాను. గతంలో తనకు 'ది ఫ్యామిలీ మాన్' వంటి ప్రముఖ వెబ్ సిరీస్ అవకాశం వచ్చిందన్నారు. కానీ అప్పట్లో టైమ్, కథ సరిపోక రిజెక్ట్ చేశానని చెప్పారు. ఇప్పుడు పరిస్థితి మారిందని, సరైన పాత్ర, మంచి కథ ఉంటే ఓటీటీ కోసం సిద్ధమని స్పష్టం చేశారు. ఈ విషయంలోనూ నాగార్జున నాకు స్ఫూర్తి. 'ఓటీటీకి రెడీ అన్నాను కదా అని రేపు ఉదయాన్నే స్క్రిప్ట్ తీసుకొని వచ్చేయకండి' అని అన్నారు చిరు. మెగాస్టార్‌ని ఓ వెబ్ సిరీస్ లేదా ఓటీటీ మూవీలో చూడాలని ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్త అనే చెప్పాలి.

# పెద్దలంటే ఎంత గౌరవం.. చిరంజీవి కనిపించగానే కాళ్లపై పడ్డ ధనుష్




కోలీవుడ్ నటుడు ధనుష్ నటించిన తాజా చిత్రం కుబేర. ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున, రష్మిక మందన్నతో కలిసి నటించాడు. సోషల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమాకు సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో రూపొందిన ఈ సినిమాలో హిందీ నటులు జిబ్ సరబ్, దలీప్ తాహిల్, సాయాజీ షిండే, దివ్య డెకాటే, కౌశిక్ మహతా, హరీష్ పెరాడీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి కలెక్షన్స్ రాబడుతూ దూసుకుపోతుంది. కుబేరా సినిమాకు స్టార్ వాల్యూ, టాప్ టెక్నీషియన్స్ స్పెషల్ ఎట్రాక్షన్ అని చెప్పాలి.చిత్రంలో పనిచేసిన నటీనటులు, సాంకేతిక విభాగాల రెమ్యునరేషన్లు, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఈ సినిమాను సుమారుగా 125 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందించినట్టు తెలుస్తుంది. ఈ వసూళ్లు కుబేర సులువుగా రాబడుతుందని విశ్లేషకులు అంటున్నారు. ఇక ఈ మూవీ మంచి టాక్‌తో దూసుకుపోతున్న నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది చిత్ర బృందం. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు, మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శేఖర్ కమ్ములకు– చిరుకు మధ్య ఎంతో మంచి స్నేహం ఉన్న నేపథ్యంలో మెగాస్టార్‌ని గెస్ట్‌గా ఆహ్వానించి ఉంటారు. ఇటీవల శేఖర్ కమ్ముల ఇండస్ట్రీలో 25 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తిచేసుకున్న నేపథ్యంలో ప్రత్యేకంగా శేఖర్‌ని సన్మానించారు చిరు. ఇక ఆ స్నేహం కారణంగానే చిరు.. ఈ సక్సెస్ మీట్ కు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ధనుష్ ఆడిటోరియానికి రాగానే చిత్ర బృందాన్ని పలకరిస్తూ, మెగాస్టార్ చిరంజీవి దగ్గరకు వచ్చారు. ఆయనని చూడగానే పాదాభివందనం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఇక చిరు, ధనుష్ ను లేపి ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నాడు. అనంతరం కుబేరలోని ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించాడు. ఇప్పుడు ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఇక చిరంజీవి.. ధనుష్ నటనతో పాటు నాగార్జున, రష్మికల నటనని ప్రత్యేకంగా అభినందించారు. మరో ఆకట్టుకున్న అంశం ఏంటంటే యాంకర్ ముందు నాగార్జునని స్పీచ్ కోసం పిలవగా ధనుష్ వారించి తాను ముందు మాట్లాడతానని చెప్పడం పెద్దల పట్ల గౌరవాన్ని మరోసారి తేటతెల్లం చేసింది.

విలేకరులు కావలెను.

నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నేటికేసరి
NETI KESARI TELUGU DAILY తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915

Office Address: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad - 20

NETI KESARI JATHIYA PATRIKA: Printer, Publisher and Owned by VAMSEE KESARI , Published from: H.No. 1-1-508/1/A, Gandhi Nagar, Mushirabad,Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: VAMSEE KESARI ,RNI NO: TSTEL/2009/34268 Call: 7093220262. kesarivamsee97@gmail.com